


keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం 29, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# తాతా నిఖిల్‌కి పలువురి నివాళులు





# మధిర నియోజకవర్గంలో మల్లు నందిని విస్తృత పర్యటన..

**- వంగవీడులో శీలం అన్నపూర్ణమ్మ చిత్రపటానికి నివాళులు.. - ఎర్రుపాలెంలో నూతన వధూవరులకు ఆశీర్వాదం..**



(మధిర-కెరటం న్యూస్) :

మధిర నియోజకవర్గం మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన శీలం గోపాల్ రెడ్డి గారి సతీమణి శీలం అన్నపూర్ణమ్మ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసనసభ్యులు "గౌ" శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మాజీ ఎంపిపి వేమిరెడ్డి వెంకట్రావమ్మ,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



**వివాహ వేడుకలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క**

ఎర్రుపాలెం గ్రామ శాఖ ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందిగం శ్యామ్ తమ్ముడు నందిగం శ్రీను వివాహానికి హాజరై ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసనసభ్యులు "గౌ" శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారు ఈ కార్యక్రమంలో ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,బండారు నరసింహారావు. శీలం శ్రీనివాస్ రెడ్డి, అనుమోలు కృష్ణారావు మీనవోలు సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, వేమిరెడ్డి అరవింద్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ, ఐలూరి రంగారెడ్డి పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్

(చింతకాని-కెరటం న్యూస్) :

నేరడ గ్రామంలో కోట తిరపయ్య కుమారుడు కోట శంకర్రావు రిసెప్షన్ వేడుకలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హుస్సేన్ గారు,మద్ది వీరారెడ్డి గారు, నేరడగ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వర్ రావు గారు, కోట నాగేశ్వర్ రావు, కోట భిక్షం, గ్రామ ఉపసర్పంచ్ దూసరి గోపాల్ రావు, సీపీఐ నాయకులు పెరిక ప్రభాకర్ రావు, వంకాయల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్‌కి గుండె పోటు..

(పెనుబల్లి-కెరటం న్యూస్) :

పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ఉదయం 10 గంటలకు వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన సత్తుపల్లిలోని జూపల్లి సీతారామయ్య హాస్పటల్‌కు తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ తరలించారు. ప్రస్తుతం డాక్టర్ మట్టా దయానంద్ గారి ఆరోగ్యం నిలకడగా ఉంది కావున మట్టా అభిమానులు,నాయకులు,కార్యకర్తలు ఎవరు ఇబ్బంది పడాల్సిన పని లేదు..ఇట్లు మట్టా యువసేన-సత్తుపల్లి నియోజకవర్గం తెలిపింది.





## పాలేరు నియోజకవర్గంలో పర్యటించిన టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు

(కూసుమంచి-కెరటం న్యూస్) :

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో శ్రీ రాముల వీరస్వామి-మైబూబ్ ల కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు నవీన్-నవ్య ను ఆశీర్వదించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు. కూసుమంచి మండల పరిధిలోని చౌటపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ధామళ్ళ లక్ష్మయ్య గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు.



# ఏసీడీ ల పేరుతో అదనపు భారం ప్రజలపై మోపొద్దు

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**
**విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట ధర్నా**




**ఖమ్మం, కెరటం న్యూస్**
ఏసీడీ ల పేరుతో అదనపు భారం ప్రజలపై మోపొద్దు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ఏ సి డి చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానిద్దేశించి ఆయన మాట్లాడుతూ పేదలపై ,సామాన్యులపై రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా భారాలను మోపడం సరైన కాదని విమర్శించారు. నెలవారి బిల్లులలో అదనపు ఏ సి డి చార్జీల పేరుతో బిల్లుల్లో వసూలు చేయడం సరైనది కాదు అన్నారు. ప్రభుత్వ నష్టాల్లో ఉన్నదని పేరుతో ప్రజలపై అధిక చార్జీలు వసూలు చేయడం అన్యాయం అన్నారు.బిల్లులు కట్టని వారి మొండిబకాయల వారి ఆస్తులు జప్తు చేసుకోవాలని , కానీ రెగ్యులర్గా బిల్లులు కడుతున్న వారిపై ఇలా మెపడం దారుణం అన్నారు. బిల్లు కట్టనోళ్లకే భారం కట్టన వారికి ఏమీ లేదనడం చాలా అన్యాయం అన్నారు. అధికారులు ప్రజలపై అదనపు చార్జీలు పెంచుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం దాని అధికారులు నిబంధన విరుద్దంగా పాటించడం దారుణమన్నారు. ప్రభుత్వ అధికారులు బిల్లు కలెక్టర్లు నిర్లక్ష్యం మా లేక సిబ్బంది కొత్తవలన ఏమో గాని 30 రోజులు రీడింగ్ తీయాల్సిన బిల్ కలెక్టర్ బిల్లును 40 రోజులకు రీడింగ్ తీయడం తో ప్రజలపై రీడింగ్ పెరిగిపోయి స్లాబ్ రేటు మారిపోయి అదనపు భారాలు పెరుగుతున్నాయన్నారు. ఇది ఒక రకమైన దోపిడీ జరుగుతున్న ప్రజలు కడుతూనే ఉన్నారని, కానీ అసలు కట్టని వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు సిబ్బందిని భర్తీ చేయాలని, ఉన్న సిబ్బందితో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారని ,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం ద్వారా రెగ్యులర్ పోస్టులు ఇవ్వటం ద్వారా ఈ నష్టం జరగకుండా చూసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని 75 శాతం ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు , శాసనసభ్యులకు విశాలవంతమైన భవనాలు, క్యాంపు కార్యాలయాలు నిర్మించారని, ఈ భవనాలు నిర్మించిన అప్పటినుండి నుంచి ఇప్పటివరకు విద్యుత్ బిల్లులు చెల్లించిన దాఖల లేవని ఆరోపించారు. పెండింగ్ బిల్లు చెల్లించేందుకు వారు కార్యాలయం విద్యుత్తు నిలిపివేయాలని లేని వాళ్ళ ఆస్తులు జప్తు చేయాలని సామాన్యులపై భారాలు వేయొద్దని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై .విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, ఎం ఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, యర్రా శ్రీనివాసరావు, నందిపాటి మనోహర్ , జిల్లా నాయకులు ఎస్.కె మీరా సాహెబ్ , బోడ పట్ల సుదర్శన్ ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి బుడిగం కృష్ణమూర్తి ఆశయాలను నెరవేరుద్దాం

**సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్**



**ఖమ్మం, కెరటం న్యూస్**
అమరజీవి కామ్రేడ్ బుడిగం కృష్ణమూర్తి ఆశయాలను నెరవేరుద్దాం అని అన్నారు. ఈరోజు ఖమ్మం గాంధీచౌక్ లో బుడిగం కృష్ణమూర్తి గారి 16 వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ బుడిగం కృష్ణమూర్తిగారు కార్మికుల కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు చేసేవారని అలాగే షాపులలో చేసే గుమస్తాల కోసం కూడా పనిచేసేవారని వారి ఆశయాలను కొనసాగించడానికి మనమందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, బుడిగం కృష్ణమూర్తి గారి అబ్బాయి బుడిగం రమేష్ సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు పత్తిపాక నాగ సులోచన, షేక్ ఇమామ్, శీలం వీరబాబు, జి పున్నయ్య, నాయిని నరసింహారావు, షేక్ బాబు, దుంగ్రోతు శంకర్, జిట్టబోయిన కాశయ్య, సిటీ హమాలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జమాలపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

**జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మీడియా ప్రతినిధుల బృందం**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**
మధిర నియోజకవర్గం, చింతకాని మండలంలో దళిత బంధు పూర్తి స్థాయిలో విజయవంతం అయిన సందర్భంగా దళిత బంధు లబ్ధిదారులతో వారు ఏర్పాటు చేసు కున్న యూనిట్ల పై జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నుండి ప్రత్యేక బస్ లో ముందుగా ఎర్రుపాలెం మండలం జమాల పురం చేరు కొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి ఆల యానికి చేరుకున్న మీడియా ప్రతి నిధుల బృందం కు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దళిత లాయర్ దంపత లపై దాడికి పాల్పడిన కర్నాటి భాను ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి



**ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ కె వి కృష్ణారావు కార్యదర్శి గుంతేటి వీరభద్రం**

**నేలకొండపల్లి, జనవరి 28, కెరటం న్యూస్**
ఖమ్మం పట్టణంలోని బృందావన కాలనీలో నివసిస్తున్న న్యాయవాద దంపతులు కృష్ణ ఫర్ అనురాధలపై అకారణంగా దాడికి పాల్పడిన నేలకొండపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు, కేవీ కృష్ణారావు గుంతేటి వీరభద్రంలు డిమాండ్ చేశారు, శనివారం సాయంత్రం నేలకొండపల్లిలోని సెంటర్లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కేవీ కృష్ణారావు మాట్లాడుతూ డిసెంబర్ 24వ తేదీన దంపతులపై దాడి జరిగితే నేటి వరకు పాలకులు .పోలీసులు. పట్టించుకోవడం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లాయర్ల పై దాడి జరిగితేనే పట్టించుకోకపోతే సామాన్య మానవుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు, పోలీసు యంత్రాంగం ఉద్దేశ పూరిత, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, నిస్సాహిత , ఆధిపత్య కుల రాజకీయ నాయకుల చేతుల్లో కీలుగొమ్మగా మారటం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు, కారణమేదైనా సరే ఈ తరహా విధానం చట్టాన్ని నీరుగార్చడమే అవుతుందని వారు పేర్కొన్నారు, నగరం నడిబొడ్డులో పట్టపగలు న్యాయవాద దంపతులపై సదరు నిందితులు దాడికి పాల్పడితే ,సకాలంలో కేసు నమోదు చేయకపోవడం నిందితులను అరెస్టు చేయకపోవడం రాజకీయ పార్టీలు నోరు మెదపకపోవడం, న్యాయవాద, బహుజన ప్రజా సంఘాలు, నిరసనలు ,నిరాహార దీక్షలు చేపడుతున్న ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీసు యంత్రాంగానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు.

# కార్యకర్తలే పార్టీకి సారధులు



**నామ సమక్షంలో బీఆర్ ఎస్ లో యువకులు చేరిక**
**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసికెళ్లాలి : నామ**



**ఖమ్మం, జనవరి 28, కెరటం న్యూస్**
కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేట మండలం నల్లకుంటకు చెందిన 25 మంది యువకులు దమ్మపేట మండ లం మందలపల్లి కి చెందిన దిశ కమిటీ సభ్యులు , పార్టీ నాయకులు గారపాటి సూర్యం నాయకత్వంలో శనివారం ఖమ్మం లోని నామ స్వగృహంలో ఎంపీ నామ నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపి నామ వారికి పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా నామ మాట్లాడుతూ కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని వారే పార్టీకి పునాదులు, సేనాధిపతులని అన్నారు.దేశ వ్యాప్తంగా తెలంగాణ మోడల్ పథకాలు అమలు చేయాలనే ఆలోచనతోనే కేసీఆర్ బీఆర్ ఎస్ పార్టీని స్థాపించారని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ శమటోడ్చి పని చేయాలని అన్నారు. ఉన్నత విద్య నభ్యసించిన వారు సైతం నేడు తన సమక్షంలో పార్టీలో చేరారని అన్నారు. సీఎం కేసీఆర్ అద్భుతం గా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసికెళ్లాలని నామ పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారని, వారికి మనమంతా అండగా ఉండి, కడుపులో పెట్టుకొని కాపాడుకోవా లన్నారు. నామ సమక్షంలో పార్టీలో చేరిన వారిలో ప్రముఖ విద్యావంతుడు,న్యాయవాది సోడెం వెంకట్, అద్దంకి మధు (లెక్చరర్) కనపర్తి ధర్మారావు, సీహెచ్ భాగ్యరాజు, నందికోల రామారావు, మద్దెల పుల్లారావు, ఐనంపూడి సంతోష్, ఎడవల్లి కుమార్, తోట గోపి తదితరులు ఉన్నారు. పార్టీ సిద్ధాంతాలు, కేసీఆర్ సుపరిపాలన నచ్చి బీఆర్ఎస్‌లో చేరామని చెప్పారు. కార్యక్రమం లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరా వు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తాతా నిఖిల్‌కి ఎంపీ రవిచంద్ర నివాళులు





**తిరుమలాయపాలెం, జనవరి, 28, కెరటం న్యూస్**

ఇటీవల బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ అన్న కుమారుడు తాతా నిఖిల్ చౌదరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించారు. పిండిప్రోలు గ్రామంలోని నివాసంలో నిఖిల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తాతా మధు ఆయన సోదరుడు విశ్వేశ్వరరావు లను ఎంపీ రవిచంద్ర పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని ఓదార్చారు. ఎంపీతో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు సామినేని వెంకటేశ్వరరావు, ముత్యాల వెంకట అప్పారావు, ధనుంజయ్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మధిరలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**కెరటం న్యూస్,మధిర**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మధిర మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా దెందుకూరులో జరిగిన ముక్కర వర్షారెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. వంగవీడులో శీలం అన్నపూర్ణమ్మ పెద్దకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోట రాంబాబు, యన్నం కోటేశ్వర రావు, లక్ష్మారెడ్డి, కటికల సీతారామిరెడ్డి, మొండితోక జయాకర్, ఉమ్మినేని కోటయ్య తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

## విలేకరుల సమావేశంలో జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాలు



**ఖమ్మం,జనవరి 27, కెరటం న్యూస్**

వంశపారంపర్యంగా శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మాకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కాటికపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాలు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలు మాట్లాడుతూ నగరంలోని వైకుంఠ దామలలో శవాలకు నిత్యం అంత్యక్రియలు నిర్వహించే మేము కోవిడ్ ఫస్ట్,సెకండ్ దశలో ఎన్నో అనాథ శవాలకు అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మా ప్రాణాలను ఫణంగా పెట్టి అంత్యక్రియలు నిర్వహించాం. అద్దె ఇండ్లలో నివసించే మాకు సొంత ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.శవాలు కాల్చే మాకు ఇంటి యజమానులు ఇండ్లు అద్దెకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.వైకుంఠ దామలాలలో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మామ్ములను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.మా సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం.మా సమస్యల విషయంలో పార్టీల నాయకులు కల్పించుకోకూడదని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పంది.వేణు,పడిశాల వీరస్వామి,కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య,కె.సైదులు,ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో సీరిగుండం వలస ఆదివాసులకు దుస్తులు పంపిణీ

**కెరటం న్యూస్ 28 దుమ్ముగూడెం :**

సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో మారుమూల వలస ఆదివాసీ గ్రామమైన సీరిగుండం గ్రామ వలస ఆదివాసీలకు శనివారం సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఏ సి రేవతి ఆధ్వర్యంలో సోలార్ లైట్స్ దుప్పట్లు టి షర్ట్స్ మహిళలకు చీరలు ,దోమతెరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సి ఐ దోమల రమేష్ బెటా లియన్ సిబ్బంది పాల్గొన్నారు



# వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవంలో పొంగులేటి

**కెరటం న్యూస్**, సుజాతనగర్ :

సుజాతనగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోరీత్సవంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమంలో పొంగులేటి పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటి సభ్యులు ఆలయ మర్యాదలతో మాజీ ఎంపీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తూము చౌదరి, రజాక్ భాయ్, చీకటి కార్తీక్, మైనారిటీ నాయకులు గౌస్ భాయ్, భోజ్యానాయక్, వస్యానాయక్, లింగం పిచ్చిరెడ్డి, సామ్యానాయక్, దొడ్డి రామకృష్ణా, మంగ్యా, ఉడుముల శ్రీనివాస రెడ్డి, చీమట నాగేశ్వర రావు, భూక్య రామదాసు, భూక్య రాములు, మల్లెల శ్రీను, రామనాథం, క్రిష్ణవేణి, ముత్యాల మల్లయ్య, వజ్రాల నాగేశ్వర రావు, మరాల కోటేశ్వర రావు, బండా వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, తాండ్ర నాగబాబు, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, ఎంపీ రెడ్డి, రాము, నవీన్, నిరంజన్ రెడ్డి, పండు, చిన్ని, శ్యాం, మహేష్ తదితరులు ఉన్నారు.

# కష్టపడి కాదు... ఇష్టపడి చదవాలి

**- గ్రేస్ కాలేజీ విద్యార్థుల సమ్మేళనంలో పొంగులేటి**



కొణిజర్ల : ప్రతిఒక్కరూ విద్యార్థులకు కష్టపడి చదవాలని చెబుతుంటారని కానీ ఇష్టంతో చదివినప్పుడే విద్యార్థి చదువుకున్న చదువుకు అర్థం... పరమార్థం రెండూ ఉంటాయని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కొణిజర్లలోని గ్రేస్ కాలేజిలో ఇంటర్, ఎం ఎల్ టి గ్రూపు కి చెందిన విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సమ్మేళనానికి పొంగులేటి ముఖ్య అతిధి గా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, సర్పంచ్ పరికపల్లి శ్రీను, రాయల పుల్లయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, కన్నెగంటి రావు, కొనకంచి మోషే, శివ, గడల నరేందర్ నాయుడు, రచ్చా రామకోటయ్య, ఊటుకూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఈ.వి.ఎంల తరలింలింపును పర్యవేక్షించిన కలెక్టర్







**ఖమ్మం, కెరటం న్యూస్,జనవరి, 28**

పాత కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎంల గోడౌను జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని గౌడౌన్కు తరలిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంను వైద్య కళాశాలకు కేటాయించిన సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ వి.ఎం గోదాములో ఉన్న ఈ. వి. ఎంలను శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ కు తరలిస్తున్నారు..అదే విధంగా జిల్లాకు నూతనంగా వచ్చిన 2603 బ్యాలెట్ యూనిట్ లు, 2034 కంట్రోల్ యూనిట్ లను జడ్పీ లోని స్ట్రాంగ్ రూమ్లో భద్రపర్చి సిసి పుటేజీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టి.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూధన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాద్, సూర్యనారాయణ, ఈ.సి.ఐ.ఎల్ ఇంజనీర్లు బానుప్రకాష్, రాజుశేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథ్, ఇ.ఇ పంచాయితీరాజ్ కె.వి.కె. శ్రీనివాసరావు, ఎలక్షన్ తహసీల్దార్ శ్రీనివాస్



రావు,రాంబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్ పార్టీనుండి పగడాల నాగరాజు, బి.జె.పి పార్టీ నుండి విద్యాసాగర్, కాగ్రెస్ పార్టీ నుండి గోపాల్రావు, వై.సి.పి పార్టీ నుండి కృష్ణమోహన్, సి.పి.ఐ పార్టీ నుండి లక్ష్మీనారాయణ, సి.పి.ఎం పార్టీ నుండి ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఖమ్మం నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన







**కెరటం న్యూస్ ఖమ్మం**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని వి.వి. పాలెం, ఖమ్మం నగరంలోని జి.ఆర్.ఆర్ శ్రీనివాసం, వై.ఎస్.ఆర్ కాలనీ, కొత్త మున్సిపాలిటీ, గాంధీచౌక్, బోనకల్ రోడ్, కిన్నెరసాని థియేటర్ రోడ్, బల్లేపల్లి, ఎస్.ఆర్ కన్వెన్షన్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వివాహాది శుభకార్యక్రమాలు, నూతన గృహప్రవేశ వేడుకలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలతో పాటు పలువురి దశదిన కర్మలకు పొంగులేటి హాజరయ్యారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవి కుమార్, మైనారిటీ నాయకులు షేక్



ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, తాళ్ళూరి రాము, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎయిర్టెల్ నర్సింహారావు, బోడా శ్రావణ్, మొగిలిచర్ల సైదులు, బండెల గోపి, బాణోత్ పాపానాయక్ తదితరులు ఉన్నారు.




# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి వుండాలి

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా. గుగులోతు శంకర్ నాయక్

**కెరటం న్యూస్** ఖమ్మం, జనవరి, 28

విద్యార్థులు సమాచార హక్కు చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా. గుగులోతు శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం ఎస్.ఆర్. అండ్.బి.జి.ఎన్.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో సమాచార హక్కు- చట్టం 2005పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కమీషనర్ మాట్లాడాతు పట్టుదల ఉంటే దేన్నయినా సాధించగలమనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా. గుగులోతు శంకర్ నాయర్ దిశా నిర్దేశం చేశారు. తాను మారుమూల తండాలో జన్మించి ఖమ్మం జిల్లాలో ఇదే ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించి పట్టుదలతో నేడు రాష్ట్ర సమాచార హక్కు కమీషన్ చైర్మన్ స్థాయికి ఎదగడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యతోనే గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అద్యాపకులు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను, ప్రతిభలను వెలికి తీసే విధంగా విద్యాబోధన జరగాలన్నారు. సమాచార హక్కు చట్టం. సామాన్యుని చేతిలో వజ్రాయుధం లాంటిదని ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారితనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ (3) ప్రకారం చిన్న, పెద్ద, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టం ఉపయోగించుకునే విధంగా పొందుపర్చడం జరిగింది. 30 రోజుల కాలంలో ఇవ్వాలని, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించాలని సెక్షన్ 7(1) ప్రకారం. 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం ఇవ్వని యెడల, మొదటి అప్పీల్ చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. 30 రోజుల వ్యవధిలో సమాచారం ఇవ్వని క్రమంలో సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకుంటే మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం విచారణ చేపట్టి ఇప్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మొదటి అప్పిలేట్ అథారిటి ఉంది, పరిష్కారం చేయని యెడల సెక్షన్ 19(3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషనర్ దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇట్టి జాప్యాన్ని తొలగించి, విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం నింపేందుకు, 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం అందించే విధంగా కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పౌరులకు సమాచారం అందచేయడం, సత్వర పరిష్కారానికి రాష్ట్ర కమీషన్ చర్యలు చేపడుతుందన్నారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్ర కమిషన్ సెకండ్ అప్పిలేట్ ఆధారిటికి దరఖాస్తు చేస్తే, రాష్ట్ర కమీషన్ మూడు నుంచి ఆరు నెలల లోపే కేసు విచారణ చేపట్టి సమాచారం అందిస్తూ, విజయవంతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. సమాచార హక్కుచట్టంపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఎలా ఉపయోగించుకుంటున్నామో, సమాచారహక్కు చట్టాన్ని కూడా అదే తరహాలో సర్వినియోగ పరుచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా?మహ్మద్ జాకిరుల్లా, అధ్యాపకులు బి. వెంకటేశ్వరరావు, రత్న ప్రసాద్, డా?జాన్ మిల్టన్, సీతారాం, గోపి, రమేష్, నాగూరు, సత్యవతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

